# అనగనగా... ఒక కథ

# ధర్మనిర్ణయం

చెంప చెళ్లుమంది నాలుగేళ్ల సదాశివకి.

తనెప్పుడూ...తిట్టనైనా తిట్టని తాతాగారు మొదటిసారి- ''అప్రాచ్యుడా'' అని అరవటంతో చెంపదెబ్బ కొట్టడంతో సదాశివ బిక్కచచ్చి అలాగే బిక్కు_బిక్కు_మంటూ నిలబడిపోయాడు తాతాగారికేసే చూస్తూ.

పది పన్నెండు సెకన్లు గడిచేటప్పటికి తాతాగారికి చలనం వచ్చి దగ్గరకొచ్చాడు. అంతే.. క్షణం సేపు గడిచేప్పటికి అమ్మదగ్గరకొచ్చాడు పరిగెట్టా... వచ్చాడు.

''వాణ్ని కొట్టినందుకు నన్ను క్షమించమ్మా''

అన్నాడు మావగారు సదాశివశాస్త్రిగారు కోడల్తో.

జలజ- ''చఛ అవేం మాటలు మావయ్యా-వాణ్ని ముద్దుపెట్టుకొనే అధికారం మీకున్నప్పుడు, తప్పు చేసినప్పుడు వాడ్ని చెంప వాయించే హక్కు మీకుంది. కానీ పిల్లాడి కణత మీద బలంగా దెబ్బ పడి వాడు కళ్లు తేలేస్తే వాడిని చూసి మీరు తట్టుకోగలరా అనే నా బాధ'' అంది పళ్లబిగువున!

కన్నీరు కారుస్తోంది జలజ.

కొడుకు సీతారాం నిర్ఘాంతపోయి చూస్తున్నాడు.

అతనికి తన కొడుకు చేసినదీ నచ్చలేదు.

వాళ్ల నాన్నగారు ప్రవర్తించిన తీరూ నచ్చలేదు.

గురుశిష్యులు- జలజ తండ్రితో మాట్లాడిన పద్ధతీ అస్సలు నచ్చలేదు.

తడి నిండిన కళ్లతో ఖిన్నుడై నిలబడ్డాడు-

★ ★ ★

సదాశివశాస్త్రి వేద వేదాంత తర్కశాస్త్రాల్లో ఉద్దండ పండితుడు. కోస్టల్ ఏరియాలో ప్రతీ వేద సభల్లోనూ ఆయనదే తొలి తాంబూలం!

అయితే క్రితం సంవత్సరం మాత్రం సదాశివ శాస్త్రికి భార్యావియోగం జరిగింది! అంచేత సభలకి వెళ్లటానికి ఇబ్బంది పడ్డాడు.

నిజానికి ఆవిడ 73 ఏళ్లకే నిండుజీవితాన్ని అనుభవించింది.

సొంతూరులోనే మంచి ఉద్యోగం చేస్తున్న కొడుకు సీతారాం. సొంత కూతురులా చూసుకునే 'జలజమ్మలు' - ముద్దుల మూటలుగ డుతూ.. ఆవిడతో రెండేళ్లు ఆడిన మనవడు-

అన్నిటికీ మించి తన భర్త పొందిన అనేక ఘన సన్మానాల్లో పట్టుచీరలూ, పాదనమస్కారాలూ ఆనందంగా పొందింది.

ఒకరోజు మనవడితో పరుగులాట ఆడుకుంటూంది. (నవ్వుకుంటూ).. ''రా..రా...పట్టుకోవాలి'' అంటూ తిరుగుతూ కుప్పకూలిపోయింది. భర్త ఆమెను పట్టుకోబోయేంతలో చతికిలపడిపోయింది. కుటుంబాన్ని అంతా ఒకసారి చూసి భర్త వడిలో కన్ను మూసింది.

''మహాపుణ్యాత్మురాలు...మహాలక్ష్మిందేవి గారు..''

''మన అగ్రహారం కళ అంతా తీసుకెళ్లిపోయారు''

''ఈ దుఃఖం నువ్వే తట్టుకోవాలి అన్నయ్యా. వాళ్లిద్దర్నీ నువ్వే ఓదార్చాలి.''

''ఇందులో దుఃఖపడ్డానికీ ఓదార్చడానికీ ఏముందమ్మా? హాయిగా నవ్వుతూ గెంతుతూ ఆడుతూ మనవడితో మురిసిపోతూ..నా వొళ్లో పడుకుంది ప్రాణం విడిచింది. ఇవ్వాళ ఆదివారం గనక పిల్లవాడు కూడా ఇంట్లో ఉండి చూసుకున్నాడు. తులసితీర్థం పోశాం- కోడలు కూడా ఏ ఆటంకాలు లేకుండా కర్మకాండలో పాల్గొంటుంది- మీ వదిన మరణం అన్ని విధాల అదృష్టం''

ఏడవని వాళ్ల కుటుంబాన్ని చూసి, ఏడుద్దామని సరదాపడి, ఏడిపించాలని ముచ్చటపడి వచ్చినవాళ్లంతా.. వాళ్లే కాస్సేపేడిచి పసుపుకుంకాలు వేసి ఏడుపు మొహాల్తో వెళ్లిపోతున్నారు.

శాస్త్రోక్తంగా కర్మకాండ జరిపించాడు సదాశివ శాస్త్రి. సీతారామ్ జలజ భక్తిశ్రద్ధలతో- పన్నెండు నెలల మాసికాలూ నిర్వర్తించారు. ఇప్పుడు సంవత్సర శ్రాద్ధం. ఇదో మూడు రోజుల తంతు.

వంట బ్రాహ్మణులని అమ్మలక్కలనీ అందర్నీ పిలిచి- అగ్రహారంలో అందర్నీ పిలిచి మంత్రం చెప్పే బ్రహ్మగారి రాక కోసం ఎదురు చూస్తున్న వేళ... చి.సదాశివ... 'అరిసెలు పళ్లెం' ముట్టుకుని మడిని 'మైల' చేయడంతో బాటు రుచి కూడా చూశాడు- అంతే...

'అపచారం' అంటూ అందరూ వాణ్ని దొంగని చూస్తున్నట్లు చూస్తుండేసరికి బిక్కచచ్చిపోయాడు- దానికి తోడు వాడి చిట్టి చేతుల్తో..తాతాగారి నోటికి కూడా గారె అందించబోవటంతో మరీ ఆగ్రహంగా- మహోగ్రంగా అతని చెంపమీద ఒక్కటి కొట్టాడు-

వాడు ఏడవలేదు - అర్థం కాని స్థితిలో నిలబడ్డాడు - అయోమయంలో ఉన్నాడు.

**మీతో నేను ఏకీభవించట్లేదు. ఆ మంత్రాల్లో కూడా వాసన చూసినందుకు- చీమలూ ఈగలు వాలినందుకు ప్రాయశ్చిత్తం చేస్తారే.. ఒక పిల్లాడు... పైగా ఆవిడ ప్రియమనవడు- రుచి చూస్తే వాణ్ని కొట్టిన నేనూ స్వయంగా అపరాధ క్షమారాధన జపం చేస్తాను- మీరు కానీండి!**

సదాశివశాస్త్రి కోడలుని మన్నించమని చెప్పాక కదిలిపోయాడు.

వాడి రెండు చేతులూ పట్టుకుని తన రెండు చెంపలూ వాయించుకున్నాడు.

ఇదీ సదాశివకి అయోమయమే - జలజా సీతారామ్ వాళ్ల ఆప్యాయాన్ని చూస్తూ నిలబడిపోయారు.

'తాతా మనవళ్ల ప్రేమ ఏంటోగానీ శ్రాద్ధం చెట్టెక్కిందని. ఇవ్వాళ కుక్క ముట్టిన అన్నంలా పరిగణించాలి' భోక్తలు లేచిపోయారు.

''ఆగండి- కూచోండయ్యా చర్చిద్దాం. బ్రహ్మగారు మీతోనే ఉన్నారుగా''

''అవును కదండీ శాస్త్రిగారు- పురుడో మరో ఆటంకమో వస్తే శుద్ధి తర్వాత రోజు పెట్టటం అనేది సంప్రదాయం కదా! ఇలా ఇవ్వేళ అశుచి ఏర్పడింది. రేపు శుద్ధి చేసి పునఃసృష్టిచేద్దాం''

''మీతో నేను ఏకీభవించట్లేదు. ఆ మంత్రాల్లో కూడా వాసన చూసినందుకు- చీమలూ ఈగలు వాలినందుకు ప్రాయచ్ఛిత్తం చేస్తారే.. ఒక పిల్లాడు... పైగా ఆవిడ ప్రియమనవడు- రుచి చూస్తే వాణ్ని కొట్టిన నేనూ స్వయంగా అపరాధ క్షమారాధన జపం చేస్తాను- మీరు కానీండి!''


''శాస్త్ర చర్చ ఇంకా జరగాలి'' అన్నాడు పక్కింటి అవధాని.

''ఏ శాస్త్రంలో చర్చించమంటావ్? వాయసశాస్త్రం అంటే కాకిశాస్త్రంలో చెప్పనా? భోక్తలతో బాటు కాకి అన్నం తిన్నాకే- మనలాంటి పండితులూ ఘనాపాటీలులు తింటారు''

''అవుననుకో...''

''ఆగండి అవధానిగారూ నా భార్య అదే... వాళ్ల బామ్మ- శాస్త్రంలో చర్చిద్దాం'' అంటూ...కూల్‌గా...''మా ఆవిడ.. చందమామని చూపిస్తూ వెండి గిన్నెలో పప్పుబువ్వ తెచ్చి, వాడో ముద్ద తిని మారాం చేస్తున్నప్పుడు, తానో ముద్ద తిని సముదాయించేది- అంటే వాడి ఎంగిలి వాళ్ల బామ్మకి ఇష్టం అని.. మనం ఖచ్చితంగా భావించాలి'' అందరూ చప్పట్లు కొట్టారు.

''లేవండి... అపరాహ్ణం దాటింది''



బ్రహ్మగారు మంత్రాలు చదువుతుండగా- సదాశివశాస్త్రి మనవడినెత్తుకుని బ్రాహ్మణ ఇళ్లకన్నింటికీ వెళ్లి... ''ఒక్క గంట ఆలస్యం అయ్యేట్లుంది. మనం అయ్యరు హోటల్‌కెళ్లి టీ తాగి వద్దాం. తర్వాత నెమ్మదిగా ప్రసాదానికి మడి గట్టుకుని రావచ్చు'' అన్నారు.

''భేష్.. ఇంకా టైముంటే, నాలుగాటలు వేద్దాం'' అన్నాడు అవధాని.

''అస్తమానూ...అదే ధ్యాసా?'' చమత్కారంగా వీపు ఛెళ్లుమనిపించాడు ముండగండి శాస్త్రి.

అందరూ హోటల్‌లోకి వెళ్లి నవ్వుకుంటూ టీ ఆర్డర్ చేసి సదాశివానికి ఓ చెంచాతో టీ అందించాడు. ''చూశావు కదయ్యా అవధానీ! నేను వీడి ఎంగిలి తింటున్నాను..అంచేత... నా తద్దినం నాడు...''

''అర్థమైందిలే ఆ మాట నోటితో అనకు'' అంటూ చెంపలు వాయించుకున్నాడు అవధాని!

టీలు త్రాగటం పూర్తయింది.

''ఏమయ్యా అయ్యరూ - కాస్త వెన్నపూస ఇస్తావా''

''తప్పకుండా'' అంటూ కప్పుతో తెచ్చాడు.

సదాశివశాస్త్రి ఆ వెన్నని వేలితో తీసుకొని మనవడి బుగ్గకి రాస్తూంటే అందరి కళ్లూ చమర్చాయి.

ఒక్క సదాశివ మాత్రం తాతయ్యని చూసి నవ్వుతున్నాడు.

●